ప్రజాశక్తి

# కులపోరాటాలుగాదు వర్గపోరాటాలే విముక్తికి మార్గం

## ఇ.ఎం.ఎస్. ఉద్ఘాటన

(ఇండియా న్యూస్ నెట్‌వర్క్)

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 : భారతీయ సమాజంలో అనేక కులాలు, ఉప కులాలు ఉన్నప్పటికీ చరిత్ర పురోగమనానికి వర్గాలు, వర్గపోరాటాలే ప్రధాన శక్తిగా వున్నట్లు మార్క్స్, ఎంగెల్స్ చేసిన సూత్రీకరణలు ఏ ఇతర దేశం కంటే కూడా భారతదేశానికే బాగా వర్తిస్తాయని, వర్గ సమీకరణ, వర్గపోరాటాలపైనే అణగారిన కులాల విముక్తి ఆధారపడి వున్నదని సి.పి.ఎం. అగ్రనాయకుడు శ్రీ ఇ.ఎం.ఎన్. నంబూద్రిపాద్ ఉద్ఘాటించారు. అక్టోబర్ 15న ఇక్కడి జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఆయన నాల్గవ పి.సి.జోషిస్మారకోపన్యాసం చేశారు. కుల తత్వం, మతతత్వం, మార్క్సిజం అనే అంశంపై ఆయన ఉపన్యసించారు. కులంపై మార్క్సిస్టు అవగాహనను, స్వాతంత్ర్యోద్యమ కాలంలో కులం, మతతత్వంపై జరిగిన పోరాటాన్ని గురించి ఆయన వివరించారు. శ్రీ ఇ.ఎం.ఎస్. ఉపన్యాసం వినేందుకు వచ్చిన విద్యార్థులు, అధ్యాపకులతో హాలు క్రిక్కిరిసి పోయింది. కార్యక్రమాన్ని ప్రొఫెసర్ కె.ఎన్.పణిక్కర్ నిర్వహించారు. శ్రీ ఇ.ఎం.ఎస్.ను భారతదేశ ప్రముఖ మార్క్సిస్టు మేధావిగా ఆయన పేర్కొన్నారు. నెహ్రూ మెమోరియల్ మ్యూజియం, లైబ్రరీలకు చెందిన ప్రొఫెసర్ రవీంద్రకుమార్ దీనికి అధ్యక్షత వహించారు.

స్వాతంత్ర్యానికి పూర్వం అనేక సంవత్సరాలపాటు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శిగా వున్న పి.సి. జోషితో తనకుగల 12సంవత్సరాల సాన్నిహిత్యాన్ని గురించి ఆయన విజ్ఞప్తికి తెచ్చుకున్నారు. ఆ సంవత్సరాలలో ముఖ్యంగా 1936-39 మధ్య దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం శీఘ్రగతిన అభివృద్ధి చెందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 1942 అనంతరం స్వతంత్ర వైఖరిని చేపట్టడం ద్వారా సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో సి.పి.ఐ. ప్రముఖ పాత్ర నిర్వహించింది. జోషితో సన్నిహితంగా పనిచేసే అవకాశం తనకు లభించిందని ఆయన చెప్పారు. స్వాతంత్ర్యం లభించిన సమయంలో భారతదేశం భిన్న జాతులున్న దేశమనే కమ్యూనిస్టు అవగాహనపై ఆయన వివరంగా చర్చించారు. కాంగ్రెస్ చేపట్టిన ఏకతావైఖరిని, ముస్లింలీగ్ ద్విజాతి సిద్ధాంతాన్ని అది తిరస్కరించిందని ఆయన చెప్పారు. భారతదేశ కుల వ్యవస్థపై మాట్లాడుతూ ప్రాచీన భారతదేశంలో ఏర్పాటైన కులాల ద్వారానే వర్గాలు ఏర్పడ్డాయని, కులం అనేది ప్రాచీన కాలంలోని గ్రీక్, రోమ్‌ల బానిస వ్యవస్థ నుండి భారతదేశాన్ని వేరు చేసిందని, మధ్యయుగపు భారతదేశంలో భూస్వామి, రైతాంగం వున్న ఫ్యూడల్ వ్యవస్థ ఆవిర్భావానికి కారణమయిందని ఆయన చెప్పారు. వర్గ ప్రాధాన్యతను గురించి వివరించారు. మార్క్సిస్టు ఆలోచనగా పలువురు చెప్పేదానికంటే వర్గాలు, వర్గ పోరాటం సిద్ధాంతం చాలా విస్తృతమైనదని ఆయన స్పష్టం చేశారు. వర్గాలు, వర్గ పోరాటాలను సంకుచితమైన ఆర్థిక పరిభాషలో అర్థం చేసుకోరాదని అన్నారు. అవి సామాజిక, సాంస్కృతిక జీవనంలోని అన్ని అంశాలను ప్రభావితం చేస్తాయి. పైగా భారతదేశంలో వర్గాలు, వర్గ పోరాటం అభివృద్ధి చెందిన క్రమం ఐరోపాలో జరిగినదానికి భిన్నంగా వున్నదని అన్నారు. మార్క్స్, ఏంగెల్స్‌లు ఐరోపాలో జరిగిన క్రమంపై ఆధారపడ్డారు.

### స్వాతంత్ర్యోద్యమం

ఆయన వాస్తవ రాజకీయాల గురించి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం రెండు సమాంతర రాజకీయ పురవడులు పెరగడాన్ని చవిచూసిందని అన్నారు. అవి ఉదారవాద, లౌకికవాద పురవడులని అంటూ అంతిమంగా అవి చైతన్యవంతమైన కార్మికోద్యమంతోపాటు కుల, మతతత్వ సంస్థల విస్తరణకు దారి తీశాయని చెప్పారు. గాంధీజీ ఎంతగా కృషి చేసినప్పటికీ మత ప్రాతిపదికన దేశం చీలడాన్ని నివారించలేకపోయారని శ్రీ ఇ.ఎం.ఎస్. తెలిపారు. ప్రజలను వర్గ ప్రాతిపదికన సమీకరించడంలో కాంగ్రెస్ విఫలమైనందునే ఈ చీలిక సంభవించిందని అన్నారు. హిందూ, ముస్లిం, ఇతర మతాల ప్రజలను వర్గ ప్రాతిపదికన ఏకం చేసినప్పుడే హిందూ ముస్లిం ఐక్యత సాధ్యమనే అంశాన్ని కాంగ్రెస్ నాయకులు తిరస్కరించారు. అయితే భారత కమ్యూనిస్టు పార్టీ ఆ ప్రాతిపదికన కృషి సాగించిందని తెలిపారు. అయితే జాతీయోద్యమంపై ఎలాంటి ప్రభావాన్ని చూపగల స్థితిలో అప్పుడు లేదని శ్రీ ఇ.ఎం.ఎన్. పేర్కొన్నారు. శ్రీ ఇ.ఎం.ఎస్. సమకాలీన పరిస్థితిపై విపులంగా ప్రస్తావిస్తూ స్వాతంత్ర్యోద్యమ గుణపాఠాలు నేడు కూడా వర్తిస్తాయని తెలిపారు. ప్రజలను వర్గ ప్రాతిపదికన సమీకరించిన పుడే కుల, మతతత్వ వేర్పాటు వాదాలను అడ్డుకోగలమని అన్నారు. కాన్షీరాం నేతృత్వంలోని బి.ఎస్.పి. వంటి కులాధారిత పార్టీలు అధికారం కోసం రాజకీయాలను బ్లాక్‌మెయిల్ చేయడానికి పూనుకున్నాయని అన్నారు. అణగారిన వర్గాల ప్రజలు వర్గ పోరాటాల్లో సమీకృతులైనప్పుడే నిజమైన మార్పు సంభవించగలదని శ్రీ ఇ.ఎం.ఎన్. వివరించారు. కాన్షీరాం దళితులను దళితులుగానే చూస్తున్నారని, వ్యవసాయ కార్మికులుగా చూడడం లేదని అన్నారు. వ్యవసాయిక విప్లవాన్ని యిరుసుగా చేసుకున్న వామపక్ష ఉద్యమం మాత్రమే శతాబ్దాల నాటి కులదోపిడీ నుండి కార్మికవర్గాన్ని సమర్థవంతంగా విముక్తి చేయగలదని ఆయన తెలిపారు.

ప్రజాశక్తి

# కులపోరాటాలుగాదు వర్గపోరాటాలే విముక్తికి మార్గం

## ఇ.ఎం.ఎస్. ఉద్ఘాటన

(ఇండియా న్యూస్ నెట్‌వర్క్)

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 : భారతీయ సమాజంలో అనేక కులాలు, ఉప కులాలు ఉన్నప్పటికీ చరిత్ర పురోగమనానికి వర్గాలు, వర్గపోరాటాలే ప్రధాన శక్తిగా వున్నట్లు మార్క్స్, ఎంగెల్స్ చేసిన సూత్రీకరణలు ఏ ఇతర దేశం కంటే కూడా భారతదేశానికే బాగా వర్తిస్తాయని, వర్గ నమీకరణ, వర్గపోరాటాలపైనే అణగారిన కులాల విముక్తి ఆధారపడి వున్నదని సి.పి.ఎం. అగ్రనాయకుడు శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ ఉద్ఘాటించారు. అక్టోబర్ 15న ఇక్కడి జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఆయన నాల్గవ పి.సి.జోషి స్మారకోపన్యాసం చేశారు. కుల తత్వం, మతతత్వం, మార్క్సిజం అనే అంశంపై ఆయన ఉపన్యసించారు. కులంపై మార్క్సిస్టు అవగాహనను, స్వాతంత్ర్యోద్యమ కాలంలో కులం, మతతత్వంపై జరిగిన పోరాటాన్ని గురించి ఆయన వివరించారు. శ్రీ ఇ.ఎం.ఎస్. ఉపన్యాసం వినేందుకు వచ్చిన విద్యార్థులు, అధ్యాపకులతో హాలు క్రిక్కిరిసి పోయింది. కార్యక్రమాన్ని ప్రొఫెసర్ కె.ఎన్.ఫణిక్కర్ నిర్వహించారు. శ్రీ ఇ.ఎం.ఎస్.ను భారతదేశ ప్రముఖ మార్క్సిస్టు మేధావిగా ఆయన పేర్కొన్నారు. నెహ్రూ మెమోరియల్ మ్యూజియం, లైబ్రరీలకు చెందిన ప్రొఫెసర్ రవీంద్రకుమార్ దీనికి అధ్యక్షత వహించారు.

స్వాతంత్ర్యానికి పూర్వం అనేక సంవత్సరాలపాటు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శిగా వున్న పి.సి. జోషితో తనకుగల 12సంవత్సరాల సాన్నిహిత్యాన్ని గురించి ఆయన విజ్ఞప్తికి తెచ్చుకున్నారు. ఆ సంవత్సరాలలో ముఖ్యంగా 1936-39 మధ్య దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం శీఘ్రగతిన అభివృద్ధి చెందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 1942 అనంతరం స్వతంత్ర వైఖరిని చేపట్టడం ద్వారా సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో సి.పి.ఐ. ప్రముఖ పాత్ర నిర్వహించింది. జోషితో సన్నిహితంగా పనిచేసే అవకాశం తనకు లభించిందని ఆయన చెప్పారు. స్వాతంత్ర్యం లభించిన సమయంలో భారతదేశం భిన్న జాతులున్న దేశమనే కమ్యూనిస్టు అవగాహనపై ఆయన వివరంగా చర్చించారు. కాంగ్రెస్ చేపట్టిన ఏకతావైఖరిని, ముస్లింలీగ్ ద్విజాతి సిద్ధాంతాన్ని అది తిరస్కరించిందని ఆయన చెప్పారు. భారతదేశ కుల వ్యవస్థపై మాట్లాడుతూ ప్రాచీన భారతదేశంలో ఏర్పాటైన కులాల ద్వారానే వర్గాలు ఏర్పడ్డాయని, కులం అనేది ప్రాచీన కాలంలోని గ్రీక్, రోమ్‌ల బానిస వ్యవస్థ నుండి భారతదేశాన్ని వేరు చేసిందని, మధ్యయుగపు భారతదేశంలో భూస్వామి, రైతాంగం వున్న ఫ్యూడల్ వ్యవస్థ ఆవిర్భావానికి కారణమయిందని ఆయన చెప్పారు. వర్గ ప్రాధాన్యతను గురించి వివరించారు. మార్క్సిస్టు ఆలోచనగా పలువురు చెప్పేదానికంటే వర్గాలు, వర్గపోరాటం సిద్ధాంతం చాలా విస్తృతమైనదని ఆయన స్పష్టం చేశారు. వర్గాలు, వర్గ పోరాటాలను సంకుచితమైన ఆర్థిక పరిభాషలో అర్థం చేసుకోరాదని అన్నారు. అవి సామాజిక, సాంస్కృతిక జీవనంలోని అన్ని అంశాలను ప్రభావితం చేస్తాయి. పైగా భారతదేశంలో వర్గాలు, వర్గ పోరాటం అభివృద్ధి చెందిన క్రమం ఐరోపాలో జరిగినదానికి భిన్నంగా వున్నదని అన్నారు. మార్క్స్, ఏంగెల్స్‌లు ఐరోపాలో జరిగిన క్రమంపై ఆధారపడ్డారు.

### స్వాతంత్ర్యోద్యమం

ఆయన వాస్తవ రాజకీయాల గురించి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం రెండు సమాంతర రాజకీయ పురవడులు పెరగడాన్ని చవిచూసిందని అన్నారు. అవి ఉదారవాద, లౌకికవాద పురవడులని అంటూ అంతిమంగా అవి చైతన్యవంతమైన కార్మికోద్యమంతోపాటు కుల, మతతత్వ సంస్థల విస్తరణకు దారి తీశాయని చెప్పారు. గాంధీజీ ఎంతగా కృషి చేసినప్పటికీ మత ప్రాతిపదికన దేశం చీలడాన్ని నివారించలేకపోయారని శ్రీ ఇ.ఎం.ఎస్. తెలిపారు. ప్రజలను వర్గ ప్రాతిపదికన సమీకరించడంలో కాంగ్రెస్ విఫలమైనందునే ఈ చీలిక సంభవించిందని అన్నారు. హిందూ, ముస్లిం, ఇతర మతాల ప్రజలను వర్గ ప్రాతిపదికన ఏకం చేసినప్పుడే హిందూ ముస్లిం ఐక్యత సాధ్యమనే అంశాన్ని కాంగ్రెస్ నాయకులు తిరస్కరించారు. అయితే భారత కమ్యూనిస్టు పార్టీ ఆ ప్రాతిపదికన కృషి సాగించిందని తెలిపారు. అయితే జాతీయోద్యమంపై ఎలాంటి ప్రభావాన్ని చూపగల స్థితిలో అప్పుడు లేదని శ్రీ ఇ.ఎం.ఎస్. పేర్కొన్నారు. శ్రీ ఇ.ఎం.ఎస్. సమకాలీన పరిస్థితిపై విపులంగా ప్రస్తావిస్తూ స్వాతంత్ర్యోద్యమ గుణపాఠాలు నేడు కూడా వర్తిస్తాయని తెలిపారు. ప్రజలను వర్గ ప్రాతిపదికన సమీకరించిన పుడే కుల, మతతత్వ వేర్పాటు వాదాలను అడ్డుకోగలమని అన్నారు. కాన్షీరాం నేతృత్వంలోని బి.ఎస్.పి. వంటి కులాధారిత పార్టీలు అధికారం కోసం రాజకీయాలను బ్లాక్‌మెయిల్ చేయడానికి పూనుకున్నాయని అన్నారు. అణగారిన వర్గాల ప్రజలు వర్గ పోరాటాల్లో సమీకృతులైనప్పుడే నిజమైన మార్పు సంభవించగలదని శ్రీ ఇ.ఎం.ఎస్. వివరించారు. కాన్షీరాం దళితులను దళితులుగానే చూస్తున్నారని, వ్యవసాయ కార్మికులుగా చూడడం లేదని అన్నారు. వ్యవసాయిక విప్లవాన్ని యిరుసుగా తీసుకున్న వామపక్ష ఉద్యమం మాత్రమే శతాబ్దాల నాటి కులదోపిడీ నుండి కార్మికవర్గాన్ని సమర్థవంతంగా విముక్తి చేయగలదని ఆయన తెలిపారు.